**SAMPLE QUESTION PAPER (2018-19)**

**for the Board Exams March / April - 2019**

# తెలుగు

**TELUGU (A.P)** **Marks: 80**

**Class: X** **(Code:007)** **Time : 3Hrs**

## భాగం – ఎ (SECTION - A)

**1)** **ఈ క్రింది గద్యమును చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులను ఎన్నుకొని వ్రాయండి.**

**5×2=10**

మైటై భాషలో మైరా పైబీ అంటే కాగడాలు పట్టుకున్నవాళ్లు అని అర్థం. 1970ల చివరికాలంలో తాగి బజారుల్లో గొడవ చెయ్యకుండా నివారించటానికి మైరా పైబీ ఉద్యమం మొదలయ్యింది. 1980ల ఆరంభంలో మణిపురి స్వాతంత్ర్యానికి మొదలైన సాయుధ ఉద్యమాన్ని ఎదుర్కోటానికి భారతీయ సైన్యాన్ని పెద్ద ఎత్తున పంపించటంతో మానవ హక్కుల ఉద్యమంగా అది మార్పు చెందింది. అదే సమయంలో రాష్ట్రాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం కింద భారతీయ సైన్యానికి అంతులేని అధికారాలు ఇచ్చారు. దీని ఫలితంగా తరుచు సైనిక చర్యలతో మానవ హక్కులు ఉల్లంఘింపబడేవి. దీనికి నిరసన ప్రదర్శనలతో మైరా పైబీ వెంటనే స్పందించింది. రాత్రుళ్లు బజారులలో మైరా పైబీ పహరా తిరగటం మొదలు పెట్టింది. గ్రామాలు, పట్టణాలలోని వార్డులోని మహిళలు రోజూ ఈ పహరాలో పాల్గొనేవాళ్లు. అయితే వీళ్ల చేతుల్లో ఎటువంటి ఆయుధాలు కాకుండా కర్రకు గుడ్డచుట్టి, కిరోసిన్‌తో తడిపి వెలిగించిన కాగడాలు మాత్రమే ఉండేవి. ప్రజాశాంతికి భంగం, ముప్పు కలగకుండా మహిళా బృందాలు ప్రతి రాత్రి, ప్రతి వార్డులో, ప్రతి కూడలిలో కూర్చుంటాయి. కొంత శాంతియుత సమయాల్లో కొంతమంది మహిళలే వంతుల కాపలా ఉంటారు. వీళ్లు ఉద్యమకారులు కాదు. వీళ్లకి రాజకీయ అకాంక్షలు ఏమీ లేవు. ప్రజల భద్రత, సంక్షేమానికి బాధ్యతను తమ చేతుల్లోకి తీసుకున్న సాధారణ మహిళలు వీళ్లంతా, సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు చేయాలని కూడా మైరా పైబీ ఉద్యమం కోరుతోంది. ఈ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమం క్రమేపీ బలం పుంజుకుంది. ఎన్నికలను బహిష్కరించడం నుంచి రిలే నిరాహారదీక్షల వరకు తమ వ్యతిరేకతను అనేక రూపాలలో వెల్లడించారు. వీటిల్లో ఒక ఉదాహరణ ఇరోం షర్మీలా ఈమె గృహ నిర్భంధంలో ఉన్నప్పటికీ 10 సంవత్సరాల కంటే ఎక్కువకాలంగా నిరాహార దీక్ష చేస్తోంది.

**i)** **మైరా పైబీ అంటే అర్థం ఏమిటి?**

అ) కొవ్వొత్తుల పట్టుకున్నవాళ్ళు

ఆ) కాగడాలు పట్టుకున్నవాళ్ళు

ఇ) కాగే నూనెదీపాలు పట్టుకున్నవాళ్ళు

ఈ) కాండాలు పట్టుకున్నవాళ్ళు

**ii)** **మైరా పైబీ ప్రదర్శనలో పాల్గొన్నవాళ్ళు?**

అ) పోలీసులు

ఆ) సైనికులు

ఇ) సాధారణ మహిళలు

ఈ) పురుషులు

**iii)** **ఈ ఉద్యమంలో ఉదాహరణగా ఎవరి పేరు ప్రస్తావించారు?**

అ) మేధాపాట్కర్

ఆ) ఇరోం షర్మిలా

ఇ) అరుంధతీరాయ్

ఈ) మనోరమ

**iv)** **మైరా పైబీ ఏ రాష్ట్రానికి సంబంధించినది?**

అ) మహారాష్ట్ర

ఆ) గోవా

ఇ) మణిపురి

ఈ) అస్సాం

**v)** **మైరా పైబీ ఏ సంవత్సరంలో మొదలైంది?**

అ) 1970

ఆ) 1870

ఇ) 1980

ఈ) 1960

## భాగం – బి (SECTION - B)

**2)** **క్రింద సూచించిన పేరు చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ వ్రాయుము.** **1×5=5**

విశాఖ పట్టణనివాసి నిఖిల్ రక్తదాన ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ తూర్పుగోదావరి జిల్లా అమలాపురం లో నివసిస్తున్న తన మిత్రుడు వెంకట్ కు రాస్తున్నట్లు లేఖ వ్రాయుము

**3)** **క్రింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి (200) రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** **1×8=8**

i) నిరుద్యోగ సమస్య

ii) వన్య ప్రాణి సంరక్షణావశ్యకత

iii) మాతృభాషలో విద్యాబోధన

iv) విద్యార్థులు సంఘసేవ

## భాగం – సి (SECTION - C)

**4)** **క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువనీయబడిన ప్రశ్నలకు క్రింది జవాబులలో సరియైనదానిని ఎన్నుకొని వ్రాయండి.** **4×1=4**

**ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపలనుండులీనమై**

**i)** **పై పద్యపాదములోని గణము లేవి?**

అ) మ,స,జ,స,త,త,గ

ఆ) న,జ,భ,జ,జ,జ,ర

ఇ) భ, ర, న, భ, భ, ర, వ

ఈ) స, భ, ర, న, మ, య,వ

**ii)** **పై పద్యం ఏజాతికి చెందిన పద్యం?**

అ) ఆటవెలది

ఆ) వృత్తం

ఇ) తేటగీతి

ఈ) కందం

**iii)** పై పద్యపాదములోని మూడక్షరల గణాలు ఎన్ని?

అ) 6

ఆ) 8

ఇ) 7

ఈ) 5

**iv)** పై పద్యంలో యతిస్థాన సంఖ్య ఏది

అ) 14

ఆ) 13

ఇ) 10

ఈ) 11

**5)** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి **2×1=2**

**i)** **సామాన్యాన్ని విశేషంతో గాని విశేషాన్ని సామాన్యంతో గాని సమర్ధించుటను ఏ అలంకారమంటారు.**

అ) ఉపమాలంకారం

ఆ) అతిశయోక్తి అలంకారం

ఇ) అర్ధాంతరన్యాసాలంకారం

ఈ) యాధాసంఖ్యాలంకారం

**ii)** **ఉపమాలంకారానికి ఉదాహరణ**

అ) రుద్రమదేవి రణరంగంలో నెత్తురు ఏరు లై ప్రవహింపజేసింది

ఆ) లక్ష్మీదేవి ముఖము చంద్రబింబంవలె ప్రకాశించుచున్నది

ఇ) రామలక్ష్మణులు సీతా ఊర్మీళలను వివాహామాడిరి

ఈ) పై మూడు కావు

**6)** క్రింది ప్రశ్నలకు అడిగిన విధముగా సరియైన జవాబులను గుర్తించి వ్రాయుము. **4×1=4**

**i)** **కలవరపడు అనే పదాన్ని విడదీయగా**

అ) కలవరం+బడు

ఆ) కలవరము+పడు

ఇ) కలవర+పడు

ఈ) కలవరం+పడు

**ii)** **ద్విరుక్త టకారాదేశ సంధికి ఉదాహరణ**

అ) చిట్టెలుక

ఆ) చిత్తరువు

ఇ) చిట్టచివర

ఈ) పైవన్నీ

**ii)** **అందదుకు ప్రభృతులు యథాప్రయోగంబు గ్రాహ్యంబులు పైసూత్రానికి ఉదాహరణ**

అ) ఒక్కొక్క

ఆ) చెల్లాచెదరు

ఇ) ఆహాహా

ఈ) కొట్టకొన

**ii)** **ఆచ్ఛికము అనగానేమి**

అ) అచ్చతెలుగు పదం

ఆ) సంస్కృత పదం

ఇ) ఆమ్రేడిత పదం

ఈ) పేదాది శబ్దము

**7)** **క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి** **2×1=2**

**i)** **ఉభయ పద ప్రాధాన్యమైన సమాసం ఏది?**

అ) బహుహ్రీహి సమాసం

ఆ) ద్విగు సమాసం

ఇ) ద్వంద్వ సమాసం

ఈ) రూపక సమాసం

**ii)** **సేవావృత్తి అనే పదం ఏసమాసానికి ఉదాహరణ**

అ) ద్వంద్వ సమాసం

ఆ) రూపక సమాసం

ఇ) బహుహ్రీహి సమాసం

ఈ) ద్విగు సమాసం

**8) క్రింది జాతీయాలలో రెండింటికి అర్థం రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి. 2×2=4**

i) అగమ్యగోచరం

ii) అరచేతిలో వైకుంఠం

iii) కబంధహస్తాలు

iv) సుగ్రీవాజ్ఞ

**9) క్రింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు వ్రాయండి. 2×1=2**

■ బహుళైఖ్య ప్రశ్నలకు బదులుగా సామెతకు అర్థము వ్రాయుము అని అడగబడినది.

i) హనుమంతుని ముందు కుప్పిగంతులా

ii) ఇంటి పేరు కస్తూరి వారు ఇంట్లో గబ్బిలాలకంపు

iii) తమ్ముడు తన వాడైనా ధర్మం సరిగా చెప్పాలి

iv) మూలిగే నక్క పై తాటిపండు పడ్డట్టు

**10) క్రింది పదాలకు దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి. 2×1=2**

**i) చాడ్పు**

అ) రీతి, విధము

ఆ) రాతి, గాడ్పు

ఇ) భంగి, కొంగు

ఈ) విధము, కొన

**ii) పక్షి**

అ) పులుగు, పురుగు

ఆ) ఖగము, విహంగము

ఇ) ఖేచరము, కమఠము

ఈ) విహంగము, సాలము

## భాగం – డి (SECTION - D)

**11) క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి. 1×4=4**

i) " పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టినిళ్ళు" దీన్ని సమర్థిస్తూ సమాధానం రాయండి.

ii) "ఈ స్త్రీలందరు ఈ చరిత్రను నిర్మించేందుకు ఎంతమూల్యం చెల్లించారో తలచుకుంటే మా

గుండెలు బరువెక్కాయి" అనడంలో పీఠికాకర్తల ఆంతర్యం ఏమిటి?

**12) క్రింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి. 1×2=2**

i) ఆచార్య నాగార్జుని స్వభావాన్ని విశ్లేషించండి.

ii) విద్యానగరం ఒక విద్యాలయంకదా! దాని ఆవరణ, వాతావరణం ఎలా ఉంది!

**13) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6**

i) "వెళ్ళవయ్యా వెళ్ళు ఎంతో ముఖ్యమైన పనిలో ఉన్నాను ఇబ్బంది పెట్టకుండా పక్కకు వెళ్ళు

ii) ఎక్కడి యెలుక? ఎక్కడి చిలుక కొయ్య?

iii) అదృష్టవంతుండికి కన్నీటితో అబిషేకం జరుగుతున్నప్పుడు

iv) "వరిచేలో నీరు పడ్డది. నీవురావాలి".

**14) క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయండి. 1×7=7**

i) నీరము తప్తలోహమున నిల్చి యనామకమైన నశించు నా
నీరము ముత్యమట్లు నళనీదళ సంస్థితమై తనర్చునా
నీరమె శుక్తిలోంబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
పౌరుష వృత్తులిట్లధమ మధ్యమ నుత్తము గొల్చువారికిన్.

ii) అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినం గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నసారములైన యభీప్సితాన్నముల్

**15) క్రింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1×4=4**

i) 'మాతృభావన' పాఠ్య ఆధారంగా శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

ii) వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి.

**16) క్రింది వానిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి 2×3=6**

i) తంత్రాలతో సమాజ రుగ్మతలు దారికి వస్తాయా?

ii) ఏ హైందవుడైన నీగతి నమర్యాదన్ బ్రవర్తించునే

iii) సత్కార్యములన్ జేయగా అనువౌబుద్ధి యొసంగు మీ ప్రజకు

iv) కరిసేసరాదులు గలిగి పఱవ

**17) క్రింది వానిలో రెండు ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి** **2×4=8**

i) సీతారామలక్ష్మణులు వనవాసానికి దారి తీసిన పరిస్థితులు ఏవి?

ii) జాంబవంతుడు సీతాన్వేషణకై హనుమంతుని ఎలా ప్రేరేపించాడు

iii) శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పరిపాలించిన విధము తెలపండి

iv) రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల జననం వివరించండి.

* * *